ChimataMusic.com
Patha Patala Parnasala

# ఊ అన్నా.. ఆ అన్నా.. ఉలికి ఉలికి పడతావెందుకు

చిత్రం: దారి తప్పిన మనిషి (1981)

పాడినవారు: జేసుదాస్, సుశీల

సంగీతం: విజయ భాస్కర్

గీత రచయిత:

---

పల్లవి:

ఊ అన్నా.. ఆ అన్నా.. ఉలికి ఉలికి పడతావెందుకు!

ఊ అన్నా.. ఆ అన్నా.. ఉలికి ఉలికి పడతావెందుకు!

అన్నన్నా.. ఎంతమాట.. మనసు దాచి రాగాలెందుకు?

చరణం 1:

ఉన్న తలపు వలపైనప్పుడు.. కన్నె మనసు ఏమంటుంది?

చిలిపి చిలిపి కులుకుల కన్నుల నిలిపి తోడు రమ్మంటుంది

కోరికలన్నీ కోయిలలైతే.. కొత్త ఋతువు ఏమంటుంది?

వయసంతా వసంతమై వలపు వీణ ఝుమ్మంటుంది

పిలుపో.. తొలి వలపో.. మరుపో.. మైమరపో

ఊ అన్నా.. ఆ అన్నా.. ఉలికి ఉలికి పడతావెందుకు!

అన్నన్నా.. ఎంతమాట.. మనసు దాచి రాగాలెందుకు?

చరణం 2:

నిదురించిన తూరుపులో.. నీవేలే పొద్దుపొడుపు

నిను కోరిన నా తలపులలో.. నీకేలే ముద్దులు ముడుపు

అన్నా.. నే విన్నా.. ఔనన్నా.. కాదన్నా

ఔనంటే నీతో వున్నా.. కాదన్నా నీలో ఉన్నా

ChimataMusic.com Patha Patala Parnasala

ఊ అన్నా.. ఆ అన్నా.. ఉలికి ఉలికి పడతావెందుకు!

అన్నన్నా.. ఎంతమాట.. మనసు దోచి రాగాలెందుకు?

ఆ హా హా హా.. ఆ హా హా హా

ChimataMusic.com
Patha Patala Parnasala